విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02, ఏప్రిల్ 2023

జగనన్న కాలనీల్లో సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని గ్రామాలలో జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, సహాయ కార్యదర్శి జిలాని భాష, గోకారిలు సిపిఐ పార్టీగా ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.శనివారం మండలంలోని యాలూరు, ఒంటేలగల, శ్రీనివాసపురం గ్రామాలలో వైయస్సార్ కాలనీలు, జగనన్న కాలనీలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో వైయస్సార్ కాలనీ పేరుతో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆ యొక్క స్థలాల్లో నీటి సౌకర్యం సిసి రోడ్ల సౌకర్యం విద్యుత్ సదుపాయాలు లేక కాలనీల్లో నివాసం ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఇల్లు నిర్మించుకోవాలనే వారు తగిన సదుపాయాలు లేకపోవడంతో నిర్మాణాలుచేపట్టేందుకు నానా అవస్థలు పడుతున్నారని వారు ఆరోపించారు.ముఖ్యమంత్రి జగనన్న కాలనీల పేరుతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న కాలనీలలో ఎమర్జెన్సీ కింద ఇల్లు లేకపోయినా గాని అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.కాగా వైయస్సార్ కాలనీలో కూడా అదే విధంగా సౌకర్యాలు కల్పించాలని వారు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, లక్ష్మీదేవి అంకన్నతదితరులు పాల్గొన్నారు.

తాగునీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మ నందరెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో నీటి ఎద్దడితో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, రాబోయే నీటి ఎద్దడిపై తాము మూడు నెలల నుండి అధికారులను అప్రమత్తం చేస్తున్నా త్రాగునీటి కష్టాలు తీర్చడంలో అధికార పార్టీ నేతలు, అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఈ ఏడాది వేసవి తీవ్రత అధికంగా వుందని ఐఎండి హెచ్చరికలు చేసిన నేపథ్యంలో పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మున్సిపల్ అధికారులు చలువ పందిర్లు వెయ్యాలని, అలాగే పనుల నిమిత్తం పట్టణంలోకి వచ్చిన ప్రజలు డీ హైడ్రేషన్ కి గురి కాకుండా వుండేందుకు చలివెంద్రలు ఏర్పాటు చెయ్యాలని భూమా అధికారులను కోరారు.నీటి ఎద్దడి వున్న ప్రాంతాల్లో టాంకర్ ద్వారా నీటి సరఫరా చెయ్యాలని భూమా కోరారు. ఈ సమావేశంలొ పట్టణ అద్యక్షులు మనియార్ ఖలీల్, ఫ్లోర్ లేడర్ ముల్లా మహబూబ్ వలీ, కౌన్సిలర్లు, నాగర్జున, జైనాబి, శ్రీదేవి, మామిడి నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యవర్గ, సమితి సమావేశాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : సిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గ, సమితి సమావేశాలను ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దిన్ తెలిపారు. 3వ తేదీ సోమవారము జిల్లా కార్యవర్గ సమావేశం సాయిబాబా నగర్ లోని పార్టీ కార్యాలయం (స్వామి రెడ్డి భవన్ నందు) ఉదయం 11 గంటలకు జరుగుతుందని, అలాగే 4వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా సమితి సమావేశం రామకృష్ణ డిగ్రీ కాలేజీ మీటింగ్ హాల్ నందు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశాలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ కామ్రేడ్ ముప్పాల నాగేశ్వరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కె. రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరగుదురన్నారు. కావున జిల్లా కార్యవర్గసభ్యులు, సమితి సభ్యులు ఆహ్వానితులు సకాలంలో హాజరు కావలసిందిగా వారు కోరారు.

రైతు కుటుంబాలకు అన్యాయం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పరిశ్రమ కోసం భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు, స్థానికులకు రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం అన్యాయం చేస్తుందని వైకాపా తాడిపత్రి నియోజకవర్గ వైకాపా మాజీ సమన్వయకర్త వి ఆర్ రామిరెడ్డి మండిపడ్డారు. శ్రీరామనవమి పండుగ వేడుక సందర్భంగా కనకాద్రి పల్లి గ్రామంలో నిర్వహించిన ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీల విజేతల బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాంకో పరిశ్రమ కోసం త్యాగాలు చేసిన రైతు కుటుంబాలలోని అర్హులైన యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఏడు గ్రామాల రైతులు రాంకో పరిశ్రమ ఏర్పడితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్న ఆశతో కోట్లాది రూపాయల విలువచేసే ఖనిజ సంపద కలిగిన భూములను తక్కువ ధరలకు అప్పగించారన్నారు. రాంకో పరిశ్రమ వచ్చిన అర్హులైన స్థానికులకు ఉద్యోగలు ఇవ్వకుండా స్థానికేతర్లకు ఉద్యోగాలు ఇస్తున్నట్లు ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు రాంకో పరిశ్రమ ఉద్యోగ అవకాశాలు కల్పించుకుంటే న్యాయపరమైన పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు.

గ్రామపంచాయతీకి ఆదాయం

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని ప్రాతకోట గ్రామపంచాయతీ నందు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంత మార్కెట్ మరియు బండి మిట్ట కు వేలంపాట నిర్వహించడం ద్వారా 1,56 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఎంపీడీవో వెంకటరమణ , ఈవో ఆర్డీ పుల్లయ్య తెలిపారు. శనివారం గ్రామ సర్పంచి పి.శేషమ్మ అధ్యక్షత వహించారు .రెండింటికి ప్రభుత్వం వారు రూ 98366/- లు అప్సెట్ ప్రైజ్ గా నిర్ణయించింది. ఇందుకుగాను సంత మార్కెట్ వేలం అధికంగా రూ.89000ల హుస్సేన్ భాష దక్కించుకున్నాడు. బండి మిట్ట వేలాన్ని రూ.67000ల అధిక వేలంతో మిద్దె మోక్ష దక్కించుకున్నారు. దీనితో గ్రామపంచాయతీకి మొత్తం రూ.156000 లు ఆదాయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.శేషమ్మ, ఎస్సై, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బోరెల్లి శ్యామలమ్మ , కో ఆప్షన్ మెంబర్ అస్లాం భాష , పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా చామ్స్ ప్రీ నర్సరీ సంబరాలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల

గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జూనియర్స్ చామ్స్ ప్రీ నర్సరీ సంబరాలు ముగిశాయి. ముగింపు ఉత్సవాలను చిన్నారులతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి రవికిష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర డైరెక్టర్ పి. మౌలాలిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రీ నర్సరీ క్యాంపు నిర్వహిస్తూ చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు నేర్పిస్తూ, సన్మార్గంలో నడిచేలా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో 120 మంది చిన్నారులు పాల్గొని వివిధ రకాల ప్రదర్శణలు వారికి నచ్చిన అంశాలలో పాల్గొన్నారు. చిన్నారులందరికీ బహుమతులను ప్రధానం చేశారు. చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం మేరకు పగడ్బందీగా నిర్వహించేందుకు ఇన్విజిలేటర్లకు స్థానిక మోడల్ స్కూల్లో శనివారం చీఫ్ డిపార్ట్మెంట్ అధికారులు నూర్జహాన్ సుధాకర్ లు శిక్షణ ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉయ్యాలవాడలో రెండు పరీక్ష కేంద్రాల్లో 303 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. వీరి కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో ఏడు గదులు, మోడల్ స్కూల్ కేంద్రంలో 9గదులు కేటాయించడం జరిగిందన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర - అవుకు : సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి శ్రీధర్ రావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రెండు ప్రైవేటు, 12 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 511 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు బనగానపల్లి సెంటర్లలో పరీక్షలు రాస్తారని తెలిపారు. ఈ పరీక్షల కోసం అవుకు పట్టణంలో మూడు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుబ్రహ్మణ్యం చీఫ్ గా, రామ పుల్లారెడ్డి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 163 మంది, కంపార్ట్మెంటల్ విద్యార్థులు 6గురు, సత్యనారాయణ హెగ్డే చీఫ్ గా, మోహన్ రెడ్డి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 256, కంపార్ట్మెంటల్ విద్యార్థులుగా 34 మంది, అనిత జీవన్ చీఫ్ గా ప్రసాదరావు డిపార్ట్మెంటల్ గా ఉన్న సెయింట్ మేరీస్ నందు రెగ్యులర్ విద్యార్థులు 80 మంది కంపార్ట్మెంటల్ విద్యార్థులు 10 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.

ఎండలో ప్రయాణికుల ఇక్కట్లు

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె టౌన్ లోని పాత బస్టాండ్ పొట్టి

శ్రీరాములు విగ్రహం సర్కిల్లో అవుకు, తాడిపత్రి అనంతపురం మరియు కోయిలకుంట్ల, జమ్మలమడుగు, పొద్దుటూరు బస్సుకు పోయే ప్రయాణికులకు ఈ సర్కిల్లో బస్సు వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉంటారు. ప్రస్తుతం వేసే కాలం కావడం ప్రయాణికులు కూర్చోవడానికి బల్లలు కానీ నీడ లేకపోవడంతో ఎండలోనే నిలబడి బస్సు రాగానే ఆ బస్సు ఎక్కి ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల చొరవ తీసుకుని బల్లలు, నీడ కొరకు పందిళ్ల ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - నంద్యాల : విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం 700 రోజులైన సందర్భంగా వారికి మద్దతుగా శనివారం నంద్యాలలో ఏఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం 700 రోజులైన సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాలో ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివబాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుంటామని విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటియుసి పూర్తి అండదండలిస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు భూమిని శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు రమణారెడ్డి, కిట్టు, హాస్పిటల్ వర్కర్స్ శీలమ్మ,నాగేంద్రమ్మ, సావిత్రి, వెంకటరమణమ్మ, పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ ఈశ్వరమ్మ, మద్దమ్మ, పెంచలమ్మ, మున్సిపల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ ప్రతాప్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందికొట్కూరు : విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న నరేంద్రమోడీకి వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం నేటికి 700 రోజులైన సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల ఉద్యమం వర్ధిల్లాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని నంద్యాల రోడ్డు నందు విశాఖ ఉక్కు కార్మికులకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు.ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు జగదీష్ ముత్తు రామకృష్ణ తపాల వలి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,తాలుకా ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది దినేష్ ,వీరేంద్ర,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి లు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, సచివాలయ ఇన్చార్జిల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, సచివాలయ ఇన్చార్జిలు అందరూ కలిసి నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డి, ఆళ్ళగడ్డ ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వైఎస్సార్సీపీ స్టేట్ ముస్లిం మైనార్టీ జనరల్ సెక్రటరీ బాబులాల్, ఆళ్ళగడ్డ వైఎస్సార్సీపీ కన్వీనర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, ఎంపిపిలు వీరభద్రుడు, అమర్నాథ్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి, ఉయ్యాలవాడ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్రెడ్డి,చాగలమర్రి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి తో పాటు సచివాలయం ఇంచార్జిలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల పరిశీలిన

విశాలాంధ్ర - మిడుతూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని డి ఆర్ డి ఏ ,వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ వై.బి.శ్రీధర్ రెడ్డి అధికారులకు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాడు - నేడు , హౌసింగ్ పనులను డి ఆర్ డి ఎ వైకెపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మండల పరిధిలోని చింతలపల్లె సచివాలయం లోని ఖాజీ పేట జగనన్న ఇళ్ళను పరిశీలించారు. అంతేగాక చింతల పల్లె ప్రాథమికోన్నత స్పెషల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాడు - నేడు పనులను పరిశీలించి సలహాలు సూచనలు తెలియజేశారు. అదేవిధంగా "జగనన్న గోరుముద్ద " రికార్డ్స్ ను పరిశీలించి బాల బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. అనంతరం 49 బన్నూరు

లేఔట్ ను ఎంపీపీ స్కూల్ ను, మాసా పేట సచివాలయం లోని కలమందల పాడు లే ఔట్ ను, ఎంపీపీ పాఠశాలను ను తనిఖీ చేసి రాగి జావా తప్పనిసరిగా అందించాలని సూచించారు, నాగలూటి సచివాలయం లోని లేఅవుట్ , స్కూల్ ను సందర్శించి మరియు రికార్డులను నాడు - నేడు తనికీ చేసి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ,వీరితో పాటు మండల అభివృద్ధి అధికారి జి.నాగ శేషచల రెడ్డి , వెలుగు ఏపిఎం సుబ్బయ్య ,హౌసింగ్ ఏ ఈ రమేష్ , ఆర్డబ్ల్యుఎస్ ఏఈ , వెలుగు సీసీలు కృష్ణారెడ్డి ,శంకరయ్య ,స్వామన్న, భాను పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర - మిడుతూరు: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ

కరమని పకృతి పరమైనటువంటి చిరుధాన్యాలు మానవ మనుగడకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని నందికొట్కూరు ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరమ్మ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మిడుతూరులో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం మార్చి 20వ తారీకు నుంచి ఏప్రిల్ మూడో తారీకు వరకు పోషణపక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులోనే భాగంగా ఏప్రిల్ 1వ తారీఖున మిడుతూరు మండలంలో పోషణ పక్షోత్సవాల భాగంగా పోషణ పక్వాడా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్ సీడీపీఓ కోటేశ్వరి, డాక్టర్ శివకుమార్, హెల్త్ సూపర్వైజర్ , మండల విద్యాశాఖ అధికారి మౌలాలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుకదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ చిరుధాన్యాలైనటువంటి రాగులు, కొర్రలు ,సజ్జలు ,జొన్నలు మొక్కజొన్నలు,అలసందలు, పెసలు ,యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్యానికి హానికరమైన అలవాటులను దూరం చేసి పకృతి పరమైనటువంటి చిరుధాన్యాలు మానవ మనుగడకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. పూర్వకాలంలో ఆహారాలవాట్లు కొనసాగించడం వల్ల పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా, శారీరకంగా దృఢంగా ఉండే వాళ్ళని పకృతి పరమైన ఆహారాలవాట్లు అవలంబించాలన్నారు. పోషకాహార లోపాన్ని అరికట్టడానికి చిరుధాన్యాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు . ప్రభుత్వం అందించే చిరుధాన్యాల వంటి పోషకాలతో మంచి ఆరోగ్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ముందుగా చిరుధాన్యాలతో చేసిన వంటలు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు ,కిషోర్ బాలికలు తల్లులు పాల్గొన్నారు.

ఇళ్ల పన్ను వసూళ్లలో బేతంచెర్ల టాప్

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : ఇంటి పన్ను వసూళ్లలో బేతంచెర్ల నగర పంచాయతీ

మొదటి స్థానంలో నిలవడంపై చైర్మన్ సి. హెచ్.చలం రెడ్డి, కమీషనర్ రమేష్ బాబు హర్షం వ్యక్తం చేసి,పట్టణ ప్రజలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాలకు ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యం రూ 1.8 కోట్ల రూపాయలు అయితే రూ.1.75 కోట్ల రూపాయలను వసూలు చేసి,కేవలం రూ.5 లక్షలు మాత్రమే మిగులు ఉండడం,రీజియన్ ఉన్న 42 మున్సిపాలిటీలలో మొదటి స్థానం బేతంచెర్ల నగర పంచాయతీ కైవసం చేసుకోవడం అభినందనీయమని అన్నారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తుంటే ,పట్టణ ప్రజలు తాము సైతం అభివృద్ధిలో పాలు పంచుకొని, అభివృద్ధి ఫలాలను ఆస్వాదించాలని,స్వచ్ఛందంగా కార్యాలయానికి వచ్చి ఇంటి పన్ను కట్టడంతో పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఇదే స్ఫూర్తితో ఎల్ల వేళలా పట్టణాభివృద్ధికి తోడ్పడాలని,తమ వంతు గా పట్టణ ప్రజలకు నిరంతరం మౌలిక వసతులు,ఆమోదయోగ్యమైన పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపి జావిద్,సిబ్బంది సుజాత, రాజేశ్, జాకోబు పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ ఆర్థికసాయం

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగ అధ్యక్షులు టంగుటూరి సీనయ్య కార్యాలయం నందు వారి ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆర్థిక సహకారంతో పట్టణానికి మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలకు చెందిన అనారోగ్యంతో , ఆర్థిక పరిస్థితి బాగాలేక బాధపడుతున్న వారికి 8 మందికి గాను 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం వసుధ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ దాదాపుగా 9 సంవత్సరాల నుండి వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివచంద్రయ్య, నాగేంద్ర కుమార్, భరతుడు, కాసుల జంగం శెట్టి, బిగుమల్ల సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ హెడ్మాస్టర్ పక్కిరెడ్డి, టీచర్ నాగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లారెడ్డి, పక్కిరెడ్డి,ఆర్పి

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి తెలపండి

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక

విధానాలను ప్రజలందరికీ తెలియ జేసీ, వారి మద్దతును టీడీపీ కి మరచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. వెలుగోడు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తలతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో టి.డి.పి నాయకులపై, కార్యకర్తలపై వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యంలను, దాడులను తిప్పి కొట్టేలా నిరసన లను వ్యక్తం చేయాలని అన్నారు. పట్టణంలో 3వ తేదీ నుంచి ప్రారంభమైయ్యే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ను విజయ వంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నాయకుల కు సూచించారు. మాజీ సర్పంచ్ కలాం,మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, శేషిరెడ్డి, డాక్టర్ జాకీర్, ఖలీల్, హిదాయత్ అలీ ఖాన్, పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలి

విశాలాంధ్ర - పాణ్యం : గ్రామం లో కన్వీనర్లు కోకన్వీనర్లు వైసీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి. వచ్చే సోమవారం నుండి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న నవరత్న పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత తీసుకోవాలని వారి అనుమతితో ఇంటింటికి నువ్వే మా నమ్మకం జగనన్న ఇంటింటికి స్టిక్కర్లను అంటించాలని ఇంకా మెరుగైన పథకాలు నవరత్నాలలో పథకాలను కొనసాగించాలని వద్ద అనే సర్వేను ముమ్మరంగా నిర్వహించాలని ఏప్రిల్ ఆఖరు కల్లా గ్రామాలలో పనులు చేసిన ప్రతి ఒక్క కార్యకర్త నాయకునికి బిల్లులు మంజూరయ్యేలా సీఎం ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బి, సర్పంచ్ మేకల పల్లవి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 4వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ ఎస్. తబ్రేజ్ నాయకత్వంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించడం

జరిగింది. మున్సిపల్ చైర్మన్ షేక్ మాబునిసా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తబ్రేజ్ మాట్లాడుతూ ప్రతి ఆదివారము మజ్జిగ, జ్యూస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రతిరోజు చల్లని మినరల్ వాటర్ ద్వారా నీళ్లను ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వేసవికాలంలో 45 రోజుల పాటు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చైర్మన్ మాబునిసా,కో ఆప్షన్ మెంబర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కౌన్సిలర్ తబ్రేజ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. 3వ కౌన్సిలర్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ తన మిత్రుడు తబ్రేజ్ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని చెప్పారు. బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా, చిన్న రామయ్య, తిరివీధి సురేష్, చెంచు గారి వేణుగోపాల్, పాన్ పట్టి గౌండ రసూల్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

గృహా నిర్మాణాల పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండలంలో జగనన్న లే అవుట్లలో పూర్తైన గృహ నిర్మాణాలను పంచాయతీ రాజ్ నంద్యాల జిల్లా ఎస్ఈ రామ్మోహన్ శనివారం పరిశీలించారు.మండలంలోని పెద్దబోధనం, మద్దూరు, తోడేంళ్లపల్లె, చాగలమర్రి గ్రామాల్లో నిర్మాణాలు పూర్తైన గృహాలను పరిశీలించారు. అనంతరం కాలనీలో విద్యుత్, నీటి సౌకర్యం ఉందా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జగనన్న లే అవుట్లలో గృహనిర్మాణాలు పూర్తైనవా లేవా పరిశీలించేందుకు వచ్చామన్నారు. చాగలమర్రిలోని మూడు లే అవుట్లలో 66, పెద్దబోధనం 21, మద్దూరు 6, తోడేంళ్లపల్లె 17గృహాలు పూర్తయ్యాయని వివరించారు. అనంతరం చాగలమర్రిలోని కస్తూర్బా, ప్రధాన ప్రాథమిక పాఠశాల, తోడేంళ్లపల్లె పాఠశాలల్లో నాడు నేడు పనులు, మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిఈ లక్ష్మినరసింహులు, తహసీల్దారు విజయ్ కుమార్, ఎంపీడీవో భాగలక్ష్మి, ఈవోపీఆర్డీ నాగేంద్రయ్య, ఏఈలు షఫివుల్లా,కొండారెడ్డి, ఈవో సుదర్శనావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ALA DHANA LAXMI (Old Name) W/o AKULA ARUN PRASAD KUMAR , H. No. 2-428-B-11, Balaji Complex, Nandyal Town, Nandyal - 518501, Nandyal Dist. A. P., hereby state that I have changed my name ALA DHANA LAXMI (Old Name) to **ALA DHANALAKSHMI** (New Name) and known as **ALA DHANALAKSHMI.**

CHANGE OF NAME

I, SAYED MAHABOOB BASSHA (Old Name) S/o SAYED ABDUL HAMEED, H. No. 28-1088-B, Saibaba Nagar, Nandyal - 518501, Nandyal Dist. A.P., hereby state that I have changed my name SAYED MAHABOOB BASSHA (Old Name) TO **SHAIK MAHABOOB BASHA** (New Name) and known as **SHAIK MAHABOOB BASHA.**

ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి జనరల్ బాడీ సమావేశం స్థానిక సి ఆర్ భవన్ నందు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే జగన్నాథం, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శులు ఎస్ మునియప్ప, ఎస్ ఎన్ రసూల్, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉండి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి అధికారంలోకి రాకముందు ఒక సిలిండర్ గ్యాస్ ధర 450 రూపాయలు ఉంటే అది నేడు 1200 రూపాయలకు చేరుకున్నదని 70 రూపాయలు ఉన్నటువంటి పెట్రోలు 60 రూపాయలు ఉన్నటువంటి డీజిల్ ఈరోజు వంద రూపాయలు దాటిందని నేడునిత్యవసర వస్తువుల ధరలు పేదోడికి అందుబాటులో లేకుండా ధరలు భగభగ మండుతున్నాయని ప్రజల సమస్యలు పరిష్కారం పరిష్కార వేదికైనా పార్లమెంటును బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాల పైన సిబిఐ దాడులు ఈడి దాడులు చేస్తూ ప్రతిపక్షాలను ఏ ప్రాంతంలో గురి చేస్తూ ప్రభుత్వము ప్రైవేటీకరణ చేస్తూ ఉన్నోడికి ఊడిగం చేసే విధంగా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సినటువంటి విభజన హామీలను ఏ ఒక్కటి నెరవేరకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని కీలుబొమ్మ చేసి ఆడుకుంటున్నదని రాష్ట్రంలోని ప్రత్యేక హోదా విభజన హామీలను అమలు చేసేంతవరకు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థలనే కొనసాగించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఈ రాష్ట్రంలో కలిసి వచ్చే వామపక్షాలను కలుపుకొని ప్రజల దగ్గరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను తీసుకెళ్లామని ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ రాష్ట్రంలో దేశంలో జరుగుతున్నటువంటి అరాచక పాలనకు చరమగీతం పాడే దానికోసం ఆందోళన చేపడతామని జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న నాయకులు అన్నారు ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి శ్రీ మహేష్ నగర కార్యవర్గ సభ్యులు ఈ నాగరాజ్ శివ ప్రసాద్ ఈశ్వర్ వెంకటేష్ సోమన్న ,కుమార్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వరలక్ష్మి నగర నాయకులలో శశికళ చంద్రకళ గిడ్డమ్మ నాగేశమ్మ టిబి అవినాశి ఆటో యూనియన్ నాయకులు కిట్టు రాము జయరామిరెడ్డి హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, పురుషోత్తం, బుజ్జమ్మ, ఇర్ఫాన, రామాంజనేయులు గౌడు, బాబయ్య, తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు.

విశాలాంధ్ర - ఆస్పరి : దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాల నిరంకుశ పాలనలపై ఈ 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ పోరుబాట ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండలం ముఖ్య నాయకులతో సమావేశాన్ని సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన విధానాలపై, సిపిఐ పోరుబాట చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, బ్రహ్మయ్య, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, బడే సాబ్, దస్తగిరి, రామాంజనేయులు, నరసప్ప, మల్లన్న, కృష్ణ, హమాలి సంఘం అధ్యక్షులు హనుమంతు, చంద్ర, రంగస్వామి, మహానంది తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్య మానుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాహుల్ గాంధీ చేపట్టిన జోడొయాత్ర విజయవంతం కావడంతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని రాజకీయ కక్ష సాధింపు చర్యగా బిజెపి నాయకులు అక్రమ కేసులు పెట్టడం సరైన ధోరణి కాదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంటప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశం కోసం తండ్రి,నానమ్మలను కోల్పోయిన,ముగ్గురు ప్రధానమంత్రులు గల కుటుంబంలో వారసులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు,పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యి రాహుల్ గాంధీ ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చరిత్ర గల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీకి అవినీతి అంటే ఏంటో కూడా తెలియదని చెప్పుకొచ్చారు. బిజెపి నాయకులు పథకం ప్రకారం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాకూడదని కుట్రలు పన్నుతో అనర్హత వేటు వేశారని ఆగ్రహించారు. అజానీ కంపెనీలకు రూ.,20వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని బిజెపి ప్రభుత్వానికి సవాలు విసిరారు. రాహుల్ గాంధీ సూరత్ కోర్టులో రెండు సంవత్సరాల శిక్ష విధించిన 24 గంటల ముందే పార్లమెంట్ సభ్యత్వం తొలగించడం ఏకపక్ష నిర్ణయాన్ని చాటుకుందని విమర్శించారు. రాహుల్ గాంధీ వెనుక యువత పార్టీ అండగా ఉంటుందని ఎంతవరకు అయినా పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయినాథ్ ఉన్నారు.

3 నుంచి పాఠశాలలకు ఒంటి పూట బడులు

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు ఏప్రిల్ మూడవ తేదీ నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో క్రమేపి ఎండల తీవ్రత పెరుగుతుండడంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఒంటిపూట బడులను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేయనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒంటి పూట బడి సమయంలో ప్రైవేట్ స్కూళ్లతో పాటు ప్రభుత్వ స్కూళ్లల్లో మెరుగైన మంచినీరు పిల్లలకు అందేలా చూడాలని డీఈవో సూచించారు.ఈ ఆదేశాలను ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు పాటించాలని ఆయన ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

విశాలాంధ్ర- హొళగుంద : హొళగుందకు చెందిన రైతు కేశవి సిద్ధ వల్ల (42) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. రైతు సిద్ధ మల్ల ఆదోని వ్యవసాయ మార్కెట్ కు వేరుశెనక్కాయలు తీసుకువెళ్లి అమ్మి ఇంటికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా లింగంపల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాలు ఎదురుదురుగా ఢీకొనడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. రైతు సిద్ధ మల్లను ఆదోని ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య చికిత్స కోసం బళ్ళారి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్స పొందుతూ మృతి చెందారు మృతుడి భార్య అంపమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. మృతుడికి రాజా జస్వంత్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి యజమాని మృతి చెందడంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు.

డ్రైవర్,కండెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : డోన్ డిపో డ్రైవర్ స్టాఫ్ నెంబర్ 426312 వి.కృష్ణయ్య,కండెక్టర్ ,ఇన్ నెంబర్ ఎపి 03 జెడ్ 5205 గల బస్సు డ్యూటీ కివీరు ఇరువురు ఫోనుమండి ఆదోనికి వెళ్లారు.వెళ్లేటప్పుడు ఎమ్మిగనూరు బస్టాండ్ నందు బస్సు నెంబర్,డ్రైవర్ స్టాఫ్ నెంబర్,కండెక్టర్ స్టాఫ్ నెంబరుతో పాటు సెల్ నెంబర్ పొంద పరచాలి,వీరు అవని చేయటం,ఆయితే ఈవిషయాన్ని ఎమ్మిగనూరు విశాలాంధ్ర ఇంచార్జి రిపోర్టర్ అవులశ్రీనివాసులు డ్రైవర్,కండెక్టర్ నుఅడుగగా మీకు ఏమిసంబంధమని విరు ఇరువురు విలేకరిని చూడకుండా దుర్బాసలాడరు,అసభ్యకరంగా ప్రవర్తించారు.కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. లేని యెడల ఎం.డి.ద్వారక తిరుమలరావు కు ఫిర్యాదు చేస్తారు.

మా కడుపులు కొట్టడం సరికాదు

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : ప్రభుత్వ సర్వ వైద్యశాల బయట చిన్న

దుకాణాలను ఏర్పాటు చేసుకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమకు జీవనాధారంగా ఉన్న దుకాణాలను తొలగించి మా కడుపుల కొట్టడం సరికాదని మేనేజర్ చిన్న రాముడు వద్ద చిన్న వ్యాపారస్తులు తమ గోడును వెల్లబోసుకున్నారు. శనివారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజర్ చిన్న రాముడుకు వ్యాపారస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నామని, మున్సిపల్ అధికారులు దుకాణాలతోపాటు తోపుడుబండ్లను తొలగించారని వ్యాపారస్తులు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. 2018లో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారని, వాటికి అనుగుణంగా పలితుబ్రత సూచనలు పాటిస్తున్నామని, వ్యాపారాల వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదని మేనేజర్ కు వివరించారు. ఈ విషయంపై కమిషనర్ పరిశీలించి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

వాల్మీకులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - గోనెగండ్ల : వాల్మీకి బోయలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మభ్యపెతోందని టీడీపీ నాయకులు జిల్లా కార్యదర్శి ప్రభాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ రంగముని,బోయ కొలట్టయ్య నాయుడు, చెన్నెల రాయుడు, ఎస్ వి బాబు నాయుడు లు అన్నారు. శనివారం టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని నాలుగు జిల్లాలకు మాత్రమే వర్తించేలా తీర్మానం చేసి కేంద్రానికి పంపడం సరికాదన్నారు.గతం లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అప్పుడే కేంద్రం కు తీర్మానం చేసి పంపినారని అన్నారు.ఇప్పుడు రాయలసీమ కే పరిమితం చేయడం సరి కాదని అన్నారు.ఏప్రిల్ రెండవ తేదీ న తలపెట్టిన సీఎం చిత్రప టానికి క్షీరాభిషేకం,ర్యాలీని,వాల్మీకులు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గంజిహళ్లి పెద్ద లక్ష్మన్న,సత్య నారాయణ పాల్గొన్నారు.

దైవందిన్నెలో రథోత్సవం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామంలో వెంకటేశ్వర స్వామి రథోత్సవం శనివారం తెల్లవారుజామున కమనీయంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంలో ఆశీనులను చేసి ఆలయం ముందభక్తులు గోవిందా నామ స్మరణ చేస్తుండగా ప్రధాన వీధిలో ఊరేగించారు. గ్రామంలోని ప్రజలే కాక పరిసర గ్రామాల భక్తులు పాల్గొని పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. కానుకలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. రూరల్ ఎస్ ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

భూ అక్రమార్కుల నుండి ఇనాం భూమి రక్షించండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : భూ అక్రమాకుల నుండి ఇనాం భూములు కాపాడాలని వైఎస్ఆర్ మండల యూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ భర్త ఆస్పోక్ అన్నారు.శనివారం మండలంలోని మంచ ఎర్రగుడి గ్రామంలో ప్రాతికేయుల సమావేశం వారు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఇనాం భూమి సర్వే నంబరు 312/1 కింద దాదాపు 70 ఎకరాలు ఉన్నట్లు వారు తెలిపారు. గతంలో కూడా కొంతమంది సేవ ముసుగులో ఇనాం భూములకు పట్టాదారు పాస్ బుక్కులు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డారన్నారు. జంగం కృష్ణయ్య రామలింగేశ్వర స్వామికి సేవ చేసేవాడు అన్నారు. సేవ ముసుగులో గుట్టు చప్పుడుగా 5 ఎకరాల భూమి ని కోటకొండ గిద్దయ్యకు అమ్ముకొని లాభర్జనకు పాల్పడ్డాడన్నారు. రామలింగేశ్వర స్వామికి సేవ చేయకుండా వ్యాపార నిమిత్తం ప్రస్తుతం కోడుమూరులో నివాసం ఉంటున్నాడు అన్నారు. సేవ చేసే వారందరూ భూములను అమ్ముకొని వెళ్లే సేవ చేసేవారే కరువయ్యారన్నారు. జంగం కృష్ణయ్యను ఇనాం భూమి ఏ విధంగా అమ్ముకున్నావని గ్రామస్తులు ప్రశ్నిస్తే మా పూర్వ ఆస్తి అని పొంతనలేని సమాధానం చెప్పున్నాడన్నారు. అక్రమంగా ఇనాం భూమిని అమ్ముకున్నాడని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేస్తే మాపై అన్యాయంగా మాట్లాడుతూ లక్ష్మీకాంతరెడ్డి నన్ను భయపెట్టి ఊరు విడిపించాడని చెప్పడం సరైనది కాదని వారు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో ఉన్న ఇనాం భూములను ఎవరైనా సరే అనుభవించాలి తప్ప అమ్ముకూడదని వారు చెప్పుటంతో సిఐ. ఇనాం భూ అక్రమార్కుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రకాష్ గౌడ్, బాల రంగడు, కమ్మరి వెంకటేష్ ,రమేష్ గౌడ్, పూజారి నాగయ్య, రామకృష్ణ, బొజ్జే వెంకటేష్, తలారి శీను, బాల వెంకట్ రాముడు గ్రామస్తులు పాల్గొన్నారు.

105 కేజీల వెండి మాయం ఇంటి దొంగల పనే

-నిందితులు అరెస్టు...సొమ్ము స్వాధీనం

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్లలో రూ.2,05,000- నగదు 105 కేజీల వెండి వస్తువులు అపహరణకు గురైన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 48 గంటల్లో నిందితులను అరెస్టు చేసి సొత్తు రికవరీ చేశామని అన్నారు. డీఎస్పీ స్థాయి అధికారులతో దర్యాప్తు చేయించామని 10 లక్షల నగదు 81.52 కేజీల వెండి సీజ్ చేసామన్నారు. హార్డ్ క్రిమినల్ విచారణ చేశామని క్రమశిక్షణ ఉల్లంఘనలకు పాల్పడితే ఎంతటి వారినైనా చర్యలు తీసుకుంటామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త తీసుకుంటామని అన్నారు. నిందితుల వివరాలు ఏ1 మహిళా హెడ్ కానిస్టేబుల్ అమరావతి ఏ2. కానిస్టేబుల్ రమణబాబు ఏ3 విజయభాస్కర్ ఏ4 భరత్ సింహా 27 1 2021 తేదీన సిఐ విక్రమసింహ , సిబ్బందితో పంచలింగాల చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం సేలం టౌన్ కి చెందిన సదన్ భారతి గోవిందరాజ్ అనే వ్యక్తి ఎటువంటి ఆధారాలు బిల్లులు లేకుండా రెండు లక్షల ఐదువేల నగదు 105 కేజీల వెండి వస్తువులు పోతుండగా వాటిని సి చేసి ఆ సొమ్మును భద్రపరుచుటకు అప్పటి పోలీస్ స్టేషన్ రైటర్ రమణ బాబుకు అప్పగించి దానిమీద చర్యలు తీసుకొనుటకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వారికి లెటర్ పంపగా వారు వెండి వస్తువులకు సంబంధించిన బిల్ ని వెరిఫై చేసి 35 లక్షలు ఫైన్ వేసినారు. సొమ్ము ఆధీనంలో ఉంచుకున్న అప్పటి రైటర్ రమణబాబు వెండి వస్తువులను పోలీస్ స్టేషన్స్ ఫస్ట్ ఫ్లోర్ లో ప్రాపర్టీ రూమ్ లో భద్రపరచి రెండు లక్షల ఐదువేల ను అధికారులకు తెలియకుండా సొంత ఖర్చులకు వాడుకొని కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యాక సదరు డబ్బును తర్వాత రైటర్ గా పని చేసిన అమరావతికి ఇచ్చి ఆ తర్వాత పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన వెండి వస్తువులను చూపించి కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ ఎక్కువ ఫైన్ వేయడంతో ఆ సొమ్ము యజమాని గోవిందరాజు సొమ్మును రిలీజ్ చేసుకొనుటకు ఆసక్తి చూపటం లేదని చెప్పగా హెడ్ కానిస్టేబుల్ అమరావతి సదర్ గోవిందరాజుకు ఫోన్ చేసి అతనికి నిజంగానే సొమ్ము రిలీజ్ చేసుకొనుటకు ఇబ్బంది పడుతున్నాడని వెరిఫై చేసుకొని ఎలాగైనా ఆ సొమ్మును దొంగిలించాలని అనుకొని సదర్ విషయము ఆమె భర్త విజయ్ కుమార్ దొంగతనం చేసిన తర్వాత ఆ సొమ్మును ఎవరు గుర్తుపట్టకుండా మార్పు చేయాలనుకుని ఆమె మరిది భరత్ సింహాకు గోల్డ్ షాప్ ఉన్నందున అతని అయితే వెండి వస్తువులను కరిగించి వాటి రూపం మార్చి చేయగలరని అనుకుని అతనితో మాట్లాడి అతన్ని ఒప్పించి రమణబాబుకు చెప్పకుంటే ఎప్పటికైనా బయటపడుతుందని అనుకొని అన్ని కూడా భాగస్వామ్యం చేస్తే ఎవరికి తెలిసే అవకాశం లేదు అనుకొని అతనితో మాట్లాడి ఒప్పించారు. తర్వాత 24.05. 2022 తేదీన కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ అయిన ఎక్స్ఛేంజ్ కేసులోని మద్యం బాటిల్లను హిస్టరీ చేయుటకు మద్యం బాటిలను వాహనాల్లో లోడ్ చేసి తరలించే కార్యక్రమంలో అందరూ ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉండటంతో సదర్ వెండి వస్తువులను దొంగలించటానికి అదే అదును అనుకొని పోలీస్ స్టేషన్ ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న వెండి వస్తువులను తీసుకొని సిఐ రూమ్లో ఉన్న బీరువాలో మార్చి లాక్ చేసి రమణబాబుతో మాట్లాడగా రమణ బాబు కూడా అదే సరైన సమయం అని చెప్పటంతో సిఐ. ఎన్ఫోర్స్ స్టాఫ్ అందరు మద్యం బాటిల్ ధ్వంసం చేయడానికి వాహనాలతో పాటు బయటకు వెళ్లగా రాత్రి 11:30 గంటలకు హెడ్ కానిస్టేబుల్ అమరావతి సివిల్ డ్రెస్ లో స్టేషన్ కి వచ్చి సెంట్రీ తప్ప ఎవరూ లేరని గమనించి సెంట్రీ తో ఐదు నిమిషాలు మాట్లాడి మళ్ళీ వెళ్ళిపోయింది ఆ తర్వాత తెల్లవారుజామున రెండు గంటల మధ్యలో భర్తతో పోలీస్టేషన్ కాంపౌండ్ లో సిఐ రూమ్లో వెనక వెనకకు వచ్చి ముందే తనకు తెలిసి పెట్టకున్న గ్రిల్స్ లేని కిటికీలో భర్తని లోనికి పంపించి బీరువాలో ఉన్న రెండు బ్యాగుల లో ఉన్న వెండి దొంగిలించి అక్కడి నుంచి వెళ్లిపోయారు కాలక్రమమైన ఆ వెండిని తన మరిది భరత్ సాయంతో వెండి స్వరూపాన్ని మార్చినారు. దాదాపు 23 కేజీల వెండిని నగదుగా మార్చుకున్నారు. ఈ మధ్యకాలంలో ఆ సొమ్ము యజమాని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వారు వేసిన ఫైన్ కట్టి రిలీజ్ ఆర్డర్ పొంది సొమ్ము రిలీజ్ చేసుకోవడానికి తిరుగుతున్నాడని ఆ సొమ్ము గురించి వెతకగా కనపడలేదని సొమ్ము మాయం వారిపై అనుమానపడి వారిపై కేసు నమోదు చేసుకున్నారని తెలుసుకొని అరెస్టు చేసి ఉద్యోగం కూడా తీసేస్తారని అనుకొని సొమ్ముతో కర్తాటకకి పారిపోయి సొమ్మును అమ్ముకొని హైకోర్టులో బెయిల్ తీసుకుందామనే కారులో పారిపోతుండగా మాకొచ్చిన సమాచారం మేరకు మద్యాయిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి పది లక్షల నగదు 81.52 కేజీల వెండిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రెస్ మీట్ లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ డిఎస్పీలు కేవీ మహేష్ యుగంధర్ సిఐలు రామలింగయ్య అబ్దుల్ గౌడ్ శ్రీనివాసులు ఎస్సై మన్మద విజయ్ ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - హొళగుంద : ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ గ్రామ పెద్దలు హబీస్ సాబ్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. హొళగుంద మండలం సుకువాయి గ్రామంలో ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుత ఎండాకాలంలో ఆలూరు హొళగుంద కు వెళ్ళే ప్రయాణికులను దృష్టిలో పుంచుకుని స్థానిక గ్రామ ఎన్టీఆర్ అభిమానులు హోటల్ ఎర్రెప్ప,డి.కన్నయ్య, మల్లికార్జున, మెడికల్ రమేష్, హనుమప్ప,సురేష్,సోమన గౌడ్,సుభాన్,రమేష్,నాగరాజు, హనుమంతు,అలీవీర లింగాల కలిసి సమాజసేవ చేయుటకు ముందుకొచ్చి తమవంతు సహాయంతో సుకువాయి లో చలివేంద్రం ప్రారంభించడం హర్షనాయకమని మండల ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లార్తిఅర్జున్ కొనియాడారు. గ్రామ సచివాలయం ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అలాగే వారంలో ఒకసారి మజ్జిగను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. అతిథులుగా గ్రామ సర్పంచ్, హొళగుంద మండల సేవాసమితి ఉపాధ్యక్షుడు వీరేష్, రంగ,తిక్కస్వామి,రారావి సిద్ధు,మల్లి,సిద్ధు తదితర ఎన్టీఆర్ వీరాభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : అమరావతి దీక్షలో పాల్గొన్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి యువమోర్చా జాతీయ నాయకులు పనతల సురేష్ లపై భౌతిక దాడులకు పాల్పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిజెపి నియోజకవర్గ కన్వీనర్,మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ హెచ్చరించారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి కార్యాలయం సూపరెండెంట్ కి వినతి పత్రం సమర్పించారు. పట్టణ అధ్యక్షుడు బోయ మహదేవ, మునిస్వామి,నగేష్,శ్రీనివాస్, నాగ రాజ్,మమత లోకేష్,యువరాజ్, నాగార్జున, ఉరుకుందు,వెంకటేష్,అంజయ్య, పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలలో వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షా

కేంద్రాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ మస్తాన్ వలికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకొని పది పరీక్ష కేంద్రాలలో ప్రతి రూముకు ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని, వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, పట్టణ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నరేంద్ర, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చెత్త సంపద తయారీ కేంద్ర పరిశీలన

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలంలోని చెల్లెల చెలిమల గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ్ శనివారం పరిశీలించారు. చెత్త సంపద పనితీరు పొడి, తడి చెత్త వేరువేరుగా ప్రాసెసింగ్ చేస్తున్నారా లేదా అని ఆ గ్రామ సర్పంచ్ చిన్న రామప్పను అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద కేంద్ర తయారీ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను సిబ్బంది పనితీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. మండల ఈవో పి ఆర్ డి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు శివశంకర్ సింగ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతులకు ముందస్తు సమాచారం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈనెల నుంచి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సమయ పట్టిక ద్వారా ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని రైతు భరోసా కేంద్రం నందు ఆర్ బి కె యూట్యూబ్ ఛానల్ నందు ప్రసారమయ్యే కార్యక్రమాల సమయ పట్టికను విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి శాస్త్రవేత్తలచే విశ్లేషించి రైతులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఆర్బీకే యూట్యూబ్ ఛానల్ నందు ప్రసారం అవుతున్నాయని తెలిపారు. ఈ ఛానల్ నందు ప్రసారమయ్యే కార్యక్రమాలు కేవలం వ్యవసాయ సంబంధమే కాకుండా ఉద్యాన, పట్టు పరిశ్రమ, పాడి రైతులకు ఉపయోగపడే విధంగా ఉంటాయని, రైతులందరూ ఆర్బీకే యూట్యూబ్ ఛానల్ ను వీక్షించి సమయానుగున సమాచారం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

రైతు మిత్ర గ్రూపులతో రైతులకు లబ్ధి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని మండగిరి మేజర్ పంచాయతీ



లో 1,2 రైతు భరోసా కేంద్రాలకు రైతు మిత్ర సేవా సంఘం కింద మంజూరైన ట్రాక్టర్లను వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా శనివారం బసవేశ్వర,ఉరుకుంద ఈరన్న స్వామి గ్రూపు లబ్ధిదారులకు అందజేశారు. యూనిట్ పూర్తి విలువ 15 లక్షలు కాగా బ్యాంకు లోన్ 50 శాతం ప్రభుత్వ సైడ్ 40 శాతం రైతు వాటా 10 శాతం చెల్లించే లబ్ధి చేకూరనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 37 ఆర్బికెలకు గాను 29 ఆర్బికెలకు వైయస్సార్ ఎంత సేవా పథకాన్ని లబ్ధి సమకూర్చినట్లు చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వం అనేక పథకాల ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఏడిఏ గిరీష్, ఏవో పోసిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్ లో మూడో తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వసిద్ధం చేశామని ఎంఈఓ ఈరన్న అన్నారు. ఎంఈఓ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ హొళగుంద జెడ్పీ హైస్కూల్లోని ఏ సెంటర్లో 165 మంది బి సెంటర్లో 165 మంది కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 140 మంది కన్నడ మెయిన్ పాఠశాల కేంద్రంలో 110 మంది బాల బాలికలు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. పరీక్షల నిర్వహణకు 31 మంది ఇన్విజిలేటర్లు నియమించామని ఆయా సెంటర్లకు పరీక్ష సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు జరుగుతాయని విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని అన్నారు. హాలహరవి జిల్లా పరిషత్ హై స్కూల్ కేంద్రంలో 270 మంది కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో 110 మంది పరీక్షలకు హాజరవుతారని ఉన్నారు. గజ్జెహళ్లి ఇంగళదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పెద్ద హరివాణం సెంటర్లకు వెళ్లి పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామని ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని విద్యార్థులు ఎవరు ఆందోళన చెందకుండా ఇష్టపూర్వకంగా పరీక్షలు రాయాలని విజ్ఞప్తి చేశారు.